VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న 'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com
# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 13-04-2023 | సంపుటి : 04 | సంచిక : 197 | పేజీలు : 4 | వెల : రూ 3-00

# మాది మహిళా పక్షపాత ప్రభుత్వం



**అక్కా,చెల్లెమ్మలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది**
**వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధులను విడుదల చేసిన సిఎం జగన్**
**చంద్రబాబు ఏం మంచి పనులు చేశారో చెప్పాలని సవాల్**

ఒంగోలు,ఏప్రిల్12 : తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని సిఎం జగన్ స్పష్టం చేశారు. రెండేళ్ల కాలంలో పేద అక్కా, చెల్లెమ్మలకు వారి ఖాతాల్లోకి నగదు జమ చేశామన్నారు. దేశంలో ఎక్కడా, ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయటం లేదని సీఎం చెప్పారు. రాష్ట్రంలో అక్కా, చెల్లమ్మలు బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పర్యటలో భాగంగా మార్కాపురంలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధులను సీఎం విడుదల చేశారు. అనంతరం జగన్ మాట్లాడు తూ... ఈబీసీ నేస్తం అక్క, చెల్లెళ్ళకు లబ్ది చేకూర్చే కార్యక్రమమని అన్నారు. 4,39,068 మంది అక్క, చెల్లెళ్ళకు రూ.658.60 కోట్ల సాయం అందజేస్తున్న ట్లు తెలిపారు. పుట్టిన బిడ్డ మొదలు వృద్ధురాలి వరకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూరుతోం దన్నారు. ప్రతీ మహిళను వారి కాళ్లపై వారిని నిలబెట్టేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అమ్మఒడి దగ్గర నుంచి మొదలు పెడితే ప్రజలకు అనేక పథకాలు తీసుకువచ్చా మన్నారు. పేదరికానికి చికిత్స చేయాలని తాపత్ర యంతోనే పనిచేస్తున్నామని అన్నారు. బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే నగదు జమచేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 46 నెలల కాలంలో రూ.2.07 లక్షల కోట్ల నగదు లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేశామ న్నారు. బ్యాంకులకు నగదు కట్టలేక ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ది చేకూరుతుం దని అన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల ద్వారా 30 లక్షల మందికి ఇల్లు నిర్మించా మని, ప్రతీ మహిళ మొబైల్‌లోకి దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించామన్నారు. ఏపీని ఆదర్శంగా తీసుకుని అనేక రాష్ట్రాల్లో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పేదరికానికి కులం, మతం ఉండదని.. పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తోడుగా ఉండాలన్నదే ఉద్దేశమన్నారు సీఎం వైఎస్ జగన్. 45 -60 ఏళ్ల మధ్యనున్న అత్యంత బాధ్యతాయుతమైన మహిళలకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఓసీ కులాల్లోని పేద అక్క చె÷-లలెమ్మలకోసం ఈబీసీ నేస్తం అమలు చేస్తున్నామని.. వీరంతా వారి కాళ్లమీద వాళ్లు నిలబడాలని తపన పడుతున్నామన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదని.. ఒక అన్నగా, తమ్ముడిగా చేస్తున్న మంచి పథకమన్నారు. అమ్మ ఒడి దగ్గర నుంచి 30 లక్షల ఇళ్లపట్టాల వరకూ చాలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమ న్నారు. కేవలం 46 నెలల కాలంలోనే ఇప్పటికే రూ. 2.07లక్షల కోట్లు డీబీటీ ద్వారా ఇచ్చామన్నారు. గత నాలుగేళ్ల ప్రభుత్వంలో ఎక్కడైనా కూడా లంచాలు లేకుండా, వివక్ష లేకుండా డీబీటీ ద్వారా పథకాలు అందాయా? లేదా అన్నారు. గత ప్రభుత్వంలో 2014-19 మధ్య అప్పట్లో కూడా ఒక ముఖ్యమంత్రి ఉండేవారని.. ఆ కాలంలో ఈ పథకాలు ఉండేవా అని ప్రశ్నించారు. ఆరోజు ఉ



న్నది దోచుకో? పంచుకో? తినుకో పద్ధతి అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతమందికి బ్యాంకుల అకౌంట్లు ఉంటే.. ఎంతమంది కి డీబీటీ ద్వారా ఖాతాల్లో వేశాడో గుర్తుకు తెచ్చుకోవాల న్నారు. చంద్రబాబు కట్టకుండా వదిలేసిన టిడ్కో ఇళ్ల దగ్గరకు వెళ్లి.. ఫొటోలు దిగుతారని.. సెల్ఫీ ఛాలెంజ్ అంటే నాలుగు ఫొటోలు కాదు అంటూ మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో ఏ కుటుంబం,ఏ గ్రామం, ఏ జిల్లా తీసుకు న్నా గత ప్రభుత్వంలో ఇంటింటికీ జరిగిన మంచి ఎంత.. ఈ ప్రభుత్వం హయాం లో జరిగిన మంచి ఎంత బేరీజు వేసు కోగల సత్తా చంద్రబాబుకు ఉందా అని ఛాలెంజ్ విసిరారు. ఈనిజాలు దాన్తు న్నారు..నిందలు,అబద్దాలతో ప్రచా రాలకు దిగుతున్నారన్నారు. ఒకే అబద్దాన్ని పదేపదే ప్రచారం చేసి.. నిజాన్ని నమ్మించే ప్రయత్నంచేస్తున్నా రన్నారు. ఈ అబద్దాల బ్యాచ్‌ను ఎక్కడికక్కడ ప్రశ్నించాలని.. గత ఐదేళ్ల హయాంలో ఒక్క ఇళ్ల స్థలమైనా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నిం చారు. ఇళ్ల స్థలాల ముందు సెల్ఫీ దిగే నైతికత ఉందా అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రతి పేద ఇంటిముందునిలబడి..ఈ ఇంటికిప్రభు త్వం వల్ల జరిగిన మంచి అని చంద్రబా బు చెప్పగలరా అన్నారు. ప్రతి పేద ఇంటికి వెళ్లినప్పుడు బాగా చేశావ య్యాఅక్కచెల్మెమ్మలు ఆశీర్వదిం చగలిగితే అది గొప్ప సెల్ఫీ అన్నారు.

# మైలవరాన్ని నాశనం చేసారు

**మాజీ మంత్రి దేవినేని**



మైలవరంబూడిదతో ఊపిరి ఆడటం లేదు.. కొండ జారింది! లారీలతో బూడిద ఎలా తీసుకెళ్తున్నారు ? ఇసుక తోడేళ్ల లాగా తవ్వేస్తున్నారు బూడిద బూచోళ్ళు ! కోట్లు కుమ్మేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు ఆరోపించారు. సర్పంచులు, అనుచరులు.. ఎవరికి బంధువులు ? అక్రమాలు నిజమే ..విజిలెన్స్ రిపోర్టులు వీటికి ఏం సమాధానం చెబుతావు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ? తిట్టేస్తే.. బోకరిస్తే అయిపోతుందా ? విజిలెన్స్ డిపార్ట్మెంట్ రిపోర్ట్ ఇచ్చింది నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విచారణ జరిగింది షాబాద్, జక్కంపూడి కొండలు తోవ్వేసింది ఎవరు? సెంటు పట్టా పేరు మీద ఉపాధి హామీ పనుల కింద పనులు చేసింది ఎవరు? అటవీశాఖ అధికారులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? మళ్లీ వాళ్లకు పోస్టింగులు ఎందుకు వచ్చాయి? ఎవరి వాహనాలు సీజ్ చేశారు ? పది లక్షల రూపాయలు పెనాల్టీ కట్టింది ఎవరని ప్రశ్నించారు.ఇబ్రహీంపట్నం కాలనీలో ఏ గ్రావెల్ మట్టి పోశారు ? అసలు ఉపాధి హామీ పనులు ఎక్కడెక్కడ జరిగాయో మీడియాకు ఇవ్వు ? బుడమేరు ముంపులో ఇళ్ల పట్టాలు ! రైల్వే ట్రాక్ ల దగ్గర ఇళ్ల పట్టాలు ! కొండపల్లి గ్రావెల్ మట్టి ఎక్కడికి పోయింది? వీటీపీఎస్ బూడిద ఎన్ని కోట్లు.. ఎవరికి తోలారని అయన అడిగారు.లారీల వాళ్లు ఒకళ్ళు.. బూడిదతోలేది ఒకళ్ళు..! వీటిని రింగ్ చేసేది నీ బావమరిది ! బయట ప్రాంతాల నుంచి వచ్చిన మంత్రులవి ఎంపీలవి ఎన్ని లారీలు..? నువ్వు అనమర్థుడివి ఎమ్మెల్యేగా పనిచేయడానికి ఒక్క నిమిషం కూడా నువ్వు అర్హుడివి కాదు. తప్పుకుంటున్నా.. పారిపోతునాను అని చెప్పి ఆరు నెలలు గ్రామాలు ఆడావు ! నువ్వేమో బిల్లులు సాధించుకోవాలని డ్రామాలాడుతున్నావు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దేవినేని ఉమాని సాధించాలని నిన్న అడ్డం పెట్టుకొని డ్రామాలాడుతున్నాడు. మీ ఇద్దరి డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు ! మైలవరాన్ని నాశనం చేశారు. కొండపల్లి అడవిని కొట్టేశారు పునికి చెట్లను పడేశారు. పబ్బతివాని కపిలవాయి సత్రం లో రెండు తాడిచెట్ల లోతు గ్రావెల్ తోవ్వేశారు నువ్వు వెల్లంపల్లి తోడుదొంగలయ్యారని అన్నారు.

# 'గహ్లోత్ జీ.. మీ చేతిలో రెండు లడ్డూలున్నాయ్..'



జైపుర్: 'వందేభారత్' రైలు ప్రారంభోత్సవానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి హాజరు కావడంపట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు.గహ్లోత్ తనకు మంచి మిత్రుడన్న మోదీ.. రాష్ట్రంలో రాజకీయ ప్రతిష్ఠంభన నెలకొన్న సమయంలోనూ ఈ కార్యక్రమానికి హాజరు అయినందుకు అభినందిస్తున్నానని చెప్పారు. రాజస్థాన్‌లో తొలి వందేభారత్ రైలును వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ విధంగా మాట్లాడారు.'గహ్లోత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. రాష్ట్రంలో రాజకీయంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలోనూ సమయం తీసుకొని రైల్వే అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. ఆయనకు స్వాగతం పలుకుతున్నా' అని ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. అంతకుముందు గహ్లోత్ ప్రసంగాన్ని ప్రస్తావించిన మోదీ.. తనపై గహ్లోత్ ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇది స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైల్వేశాఖ మంత్రి, రైల్వే బోర్డు ఛైర్మన్‌లు ఇద్దరూ రాజస్థాన్‌కు చెందినవారేనని గుర్తుచేసిన మోదీ.. 'గహ్లోత్ జీ.. మీ చేతులో రెండు లడ్డూలున్నాయ్' అంటూ చమత్కరించారు.

రాష్ట్రానికి గొప్పవరం : గహ్లోత్

రాజస్థాన్‌కు వందేభారత్ రైలు రావడం గొప్పవరం అని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ పేర్కొన్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు పెరిగితే ఆర్థికరంగంలో దేశంలోనే రాజస్థాన్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి రాజస్థాన్ వ్యక్తి రైల్వేమంత్రిగా కొనసాగుతున్నారన్న ఆయన.. రాష్ట్రంలో మరికొన్ని రైల్వే ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చి త్వరగా చేపట్టాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

15వ వందేభారత్..

దేశంలోని పలు ముఖ్య నగరాల మధ్య అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నడుపుతున్న వందేభారత్ కు విశేష స్పందన లభిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ రైలు అజ్మీర్-దిల్లీ కంటోన్మెంట్ మధ్య నడుస్తుంది. ఈ రెండు నగరాల మధ్య ప్రయాణం సమయం కేవలం 5గంటల 15నిమిషాలు. దేశంలో ఇప్పటివరకు 14 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలు ఎక్కగా.. తాజాగా ప్రారంభమైన ఈ రైలుతో ఆ సంఖ్య 15కి చేరినట్లయ్యింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఐపీఎస్, ఐఏఎస్ బదిలీలు..

**తొందరగా తేల్చాలని కేంద్రం పిటిషన్**

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఐపీఎస్, ఐఏఎస్ బదిలీల అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఐపీఎస్, ఐఏఎస్ బదిలీల విచారణను అత్యవసరంగా చేపట్టాలని కేంద్రం..తెలంగాణ హైకోర్టును కోరింది. ఈ క్రమంలో జూన్ 5వ తేదీన విచారిస్తామని హైకోర్టు స్పష్టం? చేసింది:ాగా, రాష్ట్ర విభజన తర్వాత 14 మంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను కేంద్రం.. ఏపీ, తెలంగాణకు కేటాయించింది. అయితే, కేంద్ర ఉత్తర్వులపై క్యాట్‌ను ఆశ్రయించి అధికారులు ఎక్కడికక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాట్ ఉత్తర్వులపై కేంద్రం.. హైకోర్టుకు వెళ్లింది. ఇదిలా ఉండగా, ఇప్పటికే హైకోర్టు ఆదేశాలతో సోమేష్ కుమార్ ఏపీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న డీజీపీ అంజనీ కుమార్ సహా 12 మంది అధికారుల బదిలీలపై ఉత్కంఠ కొనసాగుతోంది.




# కుటుంబమంతా కలిసి తెలంగాణను దోచుకున్నారు.. హరీష్‌పై ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఫైర్

తాడేపల్లి: తెలంగాణ ఆర్థిక మంత్రి హరీష్ రావుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల ఎమ్మెల్సీ ఫైరయ్యారు. హరీష్ రావు వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించనట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.ఏపీ గురించి హరీష్‌కు ఏం తెలుసు? అని ప్రశ్నించారు. అల్లుడు, కూతురు, అందరూ కలిసి తెలంగాణను దోచుకున్నారు అంటూ సంచలన కామెంట్స్ చేశారు.?కాగా, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. ఏపీ గురించి ఏం తెలుసని హరీష్ రావు మాట్లాడుతున్నారు. ఏపీలో సంక్షేమ పథకాలు హరీష్‌రావుకు కనబడటం లేదా?. తెలంగాణలో ప్రతిపక్షాలను ఎదుర్కొనే దమ్ములేక ఏపీ గురించి మాట్లాడుతున్నారు. అల్లుడు, కూతురు, అందరూ కలిసి తెలంగాణను దోచుకున్నారు. చినుకు పడితే హైదరాబాద్ రోడ్లపై పడవలో తిరగాల్సిన పరిస్థితి ఉంది. హైదరాబాద్‌ను బాగుచేసుకోలేనివారు మా గురించి మాట్లాడటమేంటి?. లాభాల్లో ఉన్న సింగరేణిని సర్వనాశనం చేశారు.



# ఎపిలో ప్రభుత్వం అనేది లేదు

**ఉనది కార్పోరేట్ కంపెనీలే**
**బిజెపిలో చేరిన కిరన్ కుమార్ రెడ్డి ఆరోపణ**



అమరావతి,ఏప్రిల్12 ): ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వం లేదని.. బీజేపీలో చేరిన వెంటనే ఏపీ ప్రభుత్వంపై మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వం లేదని, కార్పొరేట్ కంపెనీలే ఉన్నాయని విమర్శించారు. బీజేపీ ప్రాథమిక సభ్యత్వం కోసమే పార్టీలో చేరానని ప్రకటించారు. బీజేపీ అధిష్ఠానం ఎక్కడ పనిచేయమంటే అక్కడ చేస్తానని కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నేత రాహుల్ విషయంలో కోర్టు తీర్పును అందరూ గౌరవించాలని సూచించారు. విభజన హామీల అమలు సాధ్యం కాదని సీఎంగా ఉన్నప్పుడే చెప్పానని గుర్తుచేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో సెంటిమెంట్ ఉందని, ప్లాంట్‌ను లాభాల్లోకి ఎలా తేవాలని ఆలోచిస్తామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రత్యామ్నాయంగా నాడు స్పెషల్ ప్యాకేజీకి అందరూ అంగీకరించారుని కిరణ్‌కుమా ర్‌రెడ్డి గుర్తుచేశారు. ఇటీవల కిరణ్‌కుమా ర్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను గట్టిగా వ్యతిరేకించిన ఆయన.. విభజన తర్వాత 'జై సమైక్యాంధ్ర' పేరుతో సొంత పార్టీని ఏర్పాటు చేసుకు న్నారు. 2014 ఎన్నికల్లో కొన్ని నియోజ కవర్గాల్లో అభ్యర్థులను పోటీకి నిలబెట్టారు. ఎవరూ గెలవలేదు. దీంతో సుదీర్ఘకాలం రాజకీయాలకు దూరంగా ఉ ండిపోయా రు.

## పొలిటికల్ టర్న్‌లో స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్

విశాఖపట్టణం, ఏప్రిల్ 12, రెండేళ్లుగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రైవేటీకరణకు సంబంధించి బిడ్డింగ్ గడువు సమీపిస్తోంది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఃఖీా ఎంట్రీ.. తెలంగాణ ప్రభుత్వ పెద్దల ప్రకటనలు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. అదానీకి కట్టబెట్టేందుకే బయ్యారం గనులను.. విశాఖ ఉక్కును అమ్మేస్తున్నారని ఆరోపించిన మంత్రి ఐఖీ.. కేంద్రం చర్యలను అడ్డుకుంటామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ ప్రకటనలపై ప్రశ్నలు లేవనెత్తారు ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్. ఈ విషయంలో రూల్ బుక్‌ను బయటకు తీశారు ఏపీ మంత్రి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. మూడు లక్షల మంది ప్రజలు సాక్షిగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని సీఎం జగన్ గళం వినిపించారు. ప్రధానికి లేఖ రాశారు.. వైఎస్సార్‌సీపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిలదీశారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలిచింది. మా పార్టీ, మా ప్రభుత్వం కార్మికుల పక్షానే ఉందని పేర్కొన్నారాయన. ఈవోఐలో భాగంగా స్టీల్‌ప్లాంట్‌కు సింగరేణి అధికారులు. స్టీల్‌ప్లాంట్ ఫండ్ రైజింగ్‌లో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ తెలుసుకొనేందుకు సింగరేణి అధికారులు వైజాగ్ వచ్చారు. ఈ చర్యను ప్లాంట్ రా మెటీరియల్ కాస్ట్ తగ్గించుకునే వ్యూహంగానే చూస్తోంది వైసీపీ.త్తరాంధ్ర సాగరతీరంలో ఏర్పడిన ఉక్కుతుఫాను తెలుగురాష్ట్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రైవేటీకరణకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుంటే.. రంగంలో దిగిన కేసీఆర్ నేనున్నానంటూ అధికారులను రంగంలోకి దింపారు. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్‌లో పాల్గొనేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. అవకాశం ఉంటే మేమే ఆపేవాళ్లమని.. తెలంగాణ ప్రభుత్వమే కాదు అసలు సింగరేణి సంస్థకు కూడా బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదంటూ ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. మలుపులు తిరుగుతున్న ఈ వ్యవహారంలో అసలు దోషి కేంద్రమే అంటూ కేటీఆర్ బైలదిల్లా థీయరీ బయటపెట్టారు.విషయంలో ఎవరి వాదన ఎలా ఉన్నా.. పెట్టుబడుల ఉపసంహరణపై 2002లో కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ప్రజాప్రయోజనాలు ముడిపడి ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ఇచ్చిన కొన్ని సడలింపులనే తెలంగాణ ఆధారంగా చేసుకుంది.

## గ్యాస్ లీకయి చెలరేగిన మంటలు

కడప కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ లో ఒక ఇంటిలో గ్యాసు లీక్ అయి ఇంట్లో మంటలు చెలరేగాయి. ఇంట్లో గ్యాస్ లీక్ అవ్వడంతో గ్యాస్ ఎక్కడ పేలుతుందో అని ఆజాద్ నగర్ ప్రజలు భయాందోళన చెందారు. అగ్నిమాపక సిబ్బంది త్వరగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న వస్తువులు పాక్షికంగా కాలిపోయాయి. పెద్ద ప్రమాదం తప్పడంతో ఆజాద్ నగర్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

## పీకే గూడెంలో పోలీసుల సివిక్ యాక్షన్ పోగ్రామ్

అల్లూరి సీతారామరాజు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పీకే గూడెంలో చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్ ఆధ్వర్యం లో సిఆర్పిఎఫ్ 234 కమాండెంట్ బిరేంద్ర కుమార్, జీకే వీధి సీఐ జి అశోక్ కుమార్ సారధ్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీకే గూడెం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులకు దుస్తులు,వంట సామాగ్రి గొడుగులు పంపిణీ చేశారు. యువతకు టీ షర్ట్స్,.వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించి ఆదర్శ వంతు లుగా బతకాలని అన్నారు. ఇప్పుడు ఉన్న అనేకమంది అధి కారులు, ప్రజాప్రతినిధులు మొదట వారి గ్రామాలలో గవర్నమెంట్ బడి లో చదువుకున్న వారేననిఅన్నారు. అదే విధంగా మన పిల్లలను తప్పకుండా బడికి పంపించి చదివించాలని కోరారు. మిషన్ వాత్సల్య పథకానికి అర్హులను గుర్తించాలని ఈ సందర్భం గా తెలిపారు. గర్భిణీలకు ఆస్పత్రి కి తరలించడానికి గ్రామస్తులు సహ కరించాలని కోరారు

## రాజీనామాకు రెడీ

**పీతల మూర్తి యాదవ్**

విశాఖపట్నం తాను బ్లాక్ మెయిలింగ్, బెదిరింపులు, అవినీతికి పాల్ప డినట్టు రుజువు చేస్తే కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తా నని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ స్పష్టం చేశారు.గత నెల రోజు లుగా జీ-20 సదస్సు పేరు తో జీవీఎం సీ లో జరుగుతున్న అవినీతిని జనసేన పార్టీ ద్వారా బయటపెడుతున్నామ న్నారు.సుమారు 100 కోట్లకు పైబడి అవినీతి జరిగిందని, కాబట్టే జీవీఎంసీ కమిషనర్ ఏకచత్రాధిపత్యంగా నిర్ణ యాలు తీసుకొని, కౌన్సిల్లో కనీసం ఆమోదం పొందలేదన్నారు.ఈ విష యాలన్నీ బయట పెడుతున్నాననే, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తన ను, కౌన్సిల్ను అవమానించేలా కమి షనర్ రాజాబాబు కామెంట్స్ చేస్తున్నారని మండి పడ్డారు. జీవీఎంసీ కమిష నర్, మేయర్, షాడో మేయ ర్లు కలిపి 160కోట్లను జీ-20 సదస్సు సందర్భంగా విశాఖ సుందరీకరణకు, మౌలిక వసతులకు ఖర్చు పెట్టినట్టు ప్రెస్ మీట్ పెట్టి చెప్పారన్నారు.

## స్టీల్ ప్లాంట్ పై మాట్లాడే హక్కు బిఆర్ఎస్ కు లేదు

**కెసిఆర్ పై నిప్పులు చెరిగిన బీజేపీ మాధవ్**

విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం మాట్లాడే హక్కు బిఆర్ఎస్ పార్టీ కి లేదని బిజెపి రాష్ట్ర ప్రధన కార్యదర్శి మాధవ్ అన్నా రు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అరాచక పాలనా చేస్తూ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథం లో నడిపిస్తాను అంటే నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరు.

5 లక్షల కోట్లు అప్పుల ఊబిలో ఉండి స్టీల్ ప్లాంట్ ను రక్షిస్తానని అన డం హాస్యాపదం అన్నరు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం లో ప్రవేశించడానికే రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెబు తుందని తెలంగాణ విభజన సమయం కేసిఆర్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ఇప్పటికి మర్చిపో లేదని ఆయన , కేసీఆర్ ఆంధ్ర రాష్ట్రం లో అడుగుపెట్టాలంటే ముందుగా క్షమాపణ చెప్పా లని అన్నారు.

# ప్రకాశంలో సర్పంచ్ ల ఆవేదన

ఒంగోలు, ఏప్రిల్ 12, సహజంగా ఒక పార్టీ పేరున గెలిచిన ప్రజాప్రతినిధి ఎవరైనా ... లోపల ఎంత అశాంతి ఉన్నా, అంత త్వరగా బయట పడరు. అందులోనూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు అయితే, అసలే పెదవి విప్పరు. కానీ, ఆంధ్ర ప్రదేశ్ లో అధికార వైసీపీకి చెందిన సర్పంచులు పెదవి విప్పడం కాదు.. నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పేరు పెట్టి మరీ ... తీవ్ర పదజాలంతో విమర్శలు చేస్తున్నారు. చివరకు, ముఖ్యమంత్రిని ఉద్దేశించి 'మీ పార్టీ తరఫున గెలిచామని చెప్పుకొనేందుకు సిగ్గుపడుతున్నాం. మీకు ఓటు వేసినందుకు మా చెప్పుతో మేము కొట్టుకుంటున్నాం. వైఎస్సార్ అంటే అభిమానం. ఆయన బిడ్డగా మిమ్మల్ని నమ్మాం. కానీ మీరు నట్టేట ముంచారు. ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కల్పించారు. సర్పంచుల ఆత్మహత్యలు జరిగితే దానికి సీఎం జగనే కారణం" అంటూ ఆగ్రహాన్ని, ఆవేదననూ వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా సర్పంచుల సంఘం సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు .. వైసీపీ ప్రభుత్వం తమను నమ్మించి నట్టేట ముంచిందనే అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. అందులో భాగంగానే, ప్రకాశం జిల్లా చినగానిపల్లె సర్పంచి (వైకాపా), సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, అందరి ముందూ తన చెప్పుతో చెంపల మీద కొట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. రాష్ట్రంలో 80 శాతం మంది సర్పంచులు వైకాపాకు చెందిన వారే ఉన్నారనీ, అందరినీ ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు అని చెప్పాలని ఆదేశాలు పంపుతున్నారని, అలా చెప్పాలంటే సిగ్గుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత డబ్బులు ఖర్చు చేసి సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మిస్తే బిల్లులు విడుదల చేయలేదని, అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడ్డామని రమేష్ వాపోయారు. అలాగే, మరో అధికార పార్టీ నేత, సర్పంచి కొండబాబు మాట్లాడుతూ పాము పిల్లలను పామే తిన్నట్లు సీఎం జగన్ పరిస్థితి తయారైందని మండిపడ్డారు. సర్పంచులు సమస్యలు చెబితే కేసులు పెడుతున్నారు. ఏదైనా అడిగితే ఎదురు దాడి చేస్తున్నారు. సమాంతర వ్యవస్థలను పెట్టి మా విధులు, నిధులు లాక్కొన్నారు. సర్పంచిగా గెలిచి రెండేళ్లు అయింది. ఒక్క బిల్లు రాలేదు అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా వైకాపా నాయకుడు, సంఘం గౌరవ సలహాదారుడు ఆచార్యులు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు అని స్టిక్కర్లు వేయమంటున్నారు. కానీ పంచాయతీల భవిష్యత్తు ఏమిటి జగనన్నా అని మనం స్టిక్కర్లు వేయాలి' అని పిలుపు నిచ్చారు. ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పంచాయతీలకు ఇచ్చిన నిధులు రూ.2020 కోట్లు ఏమయ్యాయని సర్పంచుల సంఘం వ్యవస్థాపకుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. సచివాలయాల కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లతో సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసి పంచాయతీలను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. నిజానికి, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఒక్కొక్క వ్యవస్థను నిర్వీర్యంచేస్తూ వస్తోందనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి.ఎక్కడెక్కడి నిధులూ పట్టుకుపోయి, మీట నొక్కుడు ఖాతాలో.. కాదంటే ... సొంత ఖజానాలో వేసుకోవడమే కానీ, స్థానిక సంస్థల అవసరాలను తీర్చింది లేదు. అందుకే వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజాగ్రహం పతాక స్థాయికి చేరుకుంది. ఇప్పుడు ఆ ఆగ్రహం అసంతృప్తి సర్పంచులను తాకింది... చెప్పుతో కొట్టుకునే స్థితికి చేర్చింది. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు చెప్పుతో కొట్టుకోవలసిన పరిస్థితి వచ్చిందని సర్పంచులే కాదు సామాన్యులు కూడా వాపోతున్నారని, జనవాక్యంగా వినిపిస్తోంది.

# సమ్మర్ ఎఫెక్ట్...



ఏలూరు, ఏప్రిల్ 12, వేసవి కాలం ఉదయం 6 గంటల నుంచే మండే ఎండలు.. 9 గంటలకే భగ భగ మండే సూరీడు. ఇక వేసవి తాపాన్ని తగ్గించేందుకు జనం రక రకాల పానీయాలను తాగేందుకు ఇష్టపడుతుంటారు. అందులో నిమ్మరసం ఒకటి. ఎక్కడైనా బండి కనిపిస్తే చాలు అక్కడ ఆగి నిమ్మరసం తాగి దాహార్తి తీర్చుకుంటా ఉంటాము. అంతే కాకుండా నిమ్మకాయలను కొనుగోలు చేసి వాటిని ఇంటికి తీసుకుని వెళ్లి చల్లటి నీటిలో షుగర్ , నిమ్మకాయ రసం కలుపుకుని వేసవి తాపాన్ని తగ్గించుకుని సేదతీర్చుకుంటాము. అయితే ఇప్పుడు ఎండలు ఎక్కువయ్యాయి, దాహం తీర్చుకునేందుకు ప్రజలు నిమ్మకాయవైపు చూస్తు?న్నారు. ఈ సమయంలో నిమ్మకాయల డిమాండ్ అమాంతంగా పెరిగిపోయింది. మండే ఎండలా నిమ్మ ధర భగభగ మండుతోంది. కొనుగోలు చేయాలంటేనే జనం వామ్మో నిమ్మకాయా ధర ఏంటి ఇంతనా అంటున్నారు. ఒక్క నిమ్మకాయ ధర రూ. 10 పెరగడం గమనార్హం. ఇకప్పుడు రూ. 20కి 6 వచ్చేవి అంటే 10 మూడు వస్తాయి. కానీ ఇప్పుడు ఒక్క నిమ్మకాయ ధర రూ.10 కావడంతో వావ్మో ఇదేంటి నిమ్మకాయ ధర 10 రూపాయలా అంటూ ఆశ్చర్యపోతున్నారు. వేసవి కాలంలో నిమ్మకాయలకు డిమాండ్ పెరగడంతో ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు లబోదిబో మంటున్నారు. ఇది నిమ్మకాయ లేక బంగారమా అంటున్నారు.పదిరోజులుగా క్వింటా ధర

**దానిమ్మ దగ్గరలో నిమ్మ**

దాదాపు రూ.2,500 పెరిగింది. ఈ నెల ప్రారంభంలో క్వింటా నిమ్మకాయల ధర రూ.4 నుంచి 6 వేల మధ్య ఉండగా, గత వారం రోజుల్లో రూ.7 నుంచి 8 వేలకు చేరడంతో వినియోగ దారులు లబోదిబో మంటున్నారు. ఇప్పుడు ఇంకాస్త ధర పెరిగింది. నిమ్మ మార్కెట్ కు ప్రసిద్ధి చెందిన ఏలూరులో క్వింటా ధర రూ.8,700 పలుకుతోంది. కనీస ధర రూ.3,500 ఉంది. ఇక ఆఫ్‌సీజన్‌లో క్వింటా రూ.1000 కూడా కొందరు ఈ-నామ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు. సరుకు ధర నాణ్యతను బట్టి ఆధారపడి ఉంటుంది. వేసవి ఎండలు ముదురుతుండడంతో నిమ్మకాయల వినియోగం పెరిగింది. చిల్లర వ్యాపారులు కాయ సైజును బట్టి పెద్దవి రూ.10, చిన్నవి రూ.5 నుంచి 6 చొప్పున విక్రయిస్తున్నారు. ఏలూరు, తెనాలి, రాపూరు, దెందలూరు తదితర మార్కెట్ యార్డులకు నిమ్మకాయల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.ఒక్క ఏలూరు మార్కెట్‌కే రోజుకు 4వేలకు పైగా నిమ్మకాయలు దిగుమతి అవుతుండగా, తెనాలి, రాపూరు, దెందులూరు మార్కెట్‌లకు వందల సంఖ్యలో నిమ్మకాయలు వస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురు గాలులకు నిమ్మతోటలు దెబ్బతినగా కొన్ని కాయలు దెబ్బతిన్నాయి. మంగు మరియు మచ్చల తెగుళ్లు కూడా ఉన్నాయి. నాణ్యమైన, పెద్ద సైజు నిమ్మకాయలకు అధిక ధరలు పలుకుతున్నాయి. సీజనల్ డిమాండ్ కారణంగా చిన్న సైజు, పసుపు పచ్చగా పండిన కాయలు సాధారణ రోజుల కంటే కొంచెం ఎక్కువ ధర పలుకుతున్నాయి. మరో రెండు నెలల పాటు నిమ్మకాయలకు గిరాకీ ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి ఎకరాల్లో నిమ్మతోటలున్నాయి. కొండ ప్రాంతాల్లో మోటార్ల కింద తోటలు సాగు చేస్తున్నారు. ఏటా దాదాపు 10 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఎండాకాలంలో ఎందు తెగులు సోకిందని, సకాలంలో వర్షాలు కురవకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని రైతులు చెబుతున్నారు. వేసవి దిగుబడి పడిపోవడం, నిమ్మకాయలకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ధరలు పెరుగుతున్నాయి.

## మానవసేవే మాధవసేవ

**సమాజంలో ప్రజలు సేవా దృక్పథం తోటి మెలగాలి**

**జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి**

బద్వేలు బద్వేల్ పట్టణం మైదుకూరు రోడ్ లో బుధవారం ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర స్వచ్ఛమైన త్రాగునీటి నీరు మరియు మజ్జిగ వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యి సమాజంలోని వ్యక్తులు ,ప్రజలు కొంత సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు వార్తా రిపోర్టర్ రమణ ఆధ్వర్యంలో వేసవికాలం రెండు నెలలపాటు బద్వేల్ ప్రాంతం పట్టణ ప్రజలకు మరియు గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఎండ వేడిని తట్టుకునే విధంగా వారికి ప్రత్యేకంగా నీరు మరియు మజ్జిగ అందుబాటులో ఉండే విధంగా పంపిణీ చేస్తూ ఎంతో మంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై అందరి సహాయ సహకారంతోటి నడవడం మంచి శుభ పరిణామం అని ఎలాంటి గొప్ప పుణ్య కార్యక్రమమును రానున్న కాలంలో మరింత మంది ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలికి సమాజ శ్రేయస్ కోసం పాటుపడాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బద్దెన కళా పీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివరెడ్డి ,ఆర్యవైశ్య వ్యాపారులు ప్రముఖులు పాల్గొన్నారు

## నూతన ఎస్పీగా మేరీ ప్రశాంతి

ఏలూరు ఏలూరు జిల్లా నూతన జిల్లా ఎస్పీగా మేరీ ప్రశాంతి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో, కొత్తగా ఏర్పడిన జిల్లాలో మొట్టమొదటి మహిళా ఎస్పీగా ఆమె ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా చర్యలు చేపడతానని వెల్లడించారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడడంలోనూ, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపటంలోను ముందుంటాను. చట్టం పరిధిలో పని చేసుకుంటూ వెళుతూ నాకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని అమె అన్నారు..

## ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయండి

శ్రీకాకుళం జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు వేసవి సెలవుల్లో.. అదనపు తరగతుల పేరుతో వేసవి సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఏపీ స్కూల్స్, కాలేజెస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు మన్మధరావు శ్రీకాకుళం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు తరగతులు నిర్వహించే కాలేజీలపై ఆర్ ఐ ఓ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సరే ఆర్ ఐ ఓ స్పందించి వేసవి సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహించే కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని ఆ ప్రకటనలో కోరారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా ఆర్ఐవో పర్యవేక్షణ లోపం కారణంగానే అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారము ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు తప్పనిసరిగా వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**స్వామివారి హుండీ ఆదాయం రూ.4.48 కోట్లు**

తిరుమల,ఏప్రిల్12: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. స్వామివారి దర్శనం కోసం కేవలం ఒక కంపార్ట్‌మెంట్‌లో మాత్రమే భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 65,314 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.4.48 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. శ్రీవారికి 24,715 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. వరుస సెలవుల నేపథ్యంలో తిరుమల క్షేత్రం నాలుగు రోజులుగా భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం ఉదయం మొదలైన యాత్రికుల రద్దీ సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. శుక్రవారం 71,782 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, రూ.3.28 కోట్ల హుండీ ఆదాయం లభించింది. శనివారం రూ.4.21 కోట్ల హుండీ ఆదాయం సమకూరగా 85,450 మంది దర్శించుకున్నారు.

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

**-నేడు ఆయన వర్ధంతి**

బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు ఛైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్" (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది.బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనసాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ




(ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు. 1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు. 1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసాడు.1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేసాడు దీనిని మండల్ చర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. కమిషన్ నివేదిక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పరిశీలనలోకి వచ్చింది. కానీ అమలు జరగలేదు. ఒక దశాబ్దం తరువాత ప్రధానమంత్రి విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు.అతను 1982 ఏప్రిల్ 13 న మరణించాడు. అతని భార్య సీతా మండల్. వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు రవీంద్రనాథ్ యాదవ్, సచీంద్రనాథ్ యాదవ్, మణీందర్ కుమార్ మండల్, గిరీంద్రనాథ్ మండల్, జ్యోతీంద్రనాథ్ యాదవ్. అతనికి రేనూ సింగ్, వీణా మండల్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భారత ప్రభుత్వం 2001లో అతని గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంపును విడుదలచేసింది. 2007లో స్థాపించబడిన ఒక కళాశాలలు "బి.పి.మండల్ ఇంజనీరింగ్ కళాశాల" అని నామకరణం చేసారు.

# జర్నలిస్ట్ ల స్థలాల్లో మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి.



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 12విభారే న్యూస్...జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం జగన్నాథ గట్టు ప్రాంతంలోని జర్నలిస్ట్ లకు కేటాయించిన స్థలాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిర్మల,కె.వి నారాయణ,నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు,ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్,నాగేంద్ర పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో జర్నలిస్టుల కోరిక మేరకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జగన్నాథగట్టు మీద సర్వే నెంబర్ 478 లో 15 ఎకరాల 44 సెంట్లు భూమిని ది కర్నూల్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కేటాయించారు. ఇందుకుగాను జర్నలిస్టులు అప్పటి మార్కెట్ ధర ప్రకారం రూ.65 లక్షలు ప్రభుత్వానికి చెల్లించారు. ఆయా స్థలాల్లో అధికారులు ఇప్పటివరకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదు. అక్కడ విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో జర్నలిస్టులు ఇళ్లను నిర్మించుకోలేకపోయారన్నారు. ఇదే అదనుగా భావించిన ఎర్రమట్టి (గ్రావెల్) మాఫియా జగన్నాథ గట్టులో ఎలాంటి అనుమతులు లేకుండా ఎడాపెడా మట్టి తవ్వకాలు చేస్తున్నారన్నారు. చివరకు జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో కూడా భారీగా తవ్వకాలు చేపట్టారు. రాత్రివేళలలో ప్రొక్లెయిన్లు పెట్టి తవ్వకాలు చేస్తున్నారు. దీంతో 20 అడుగుల మేర గోతులు ఏర్పడి, సుమారు 60 మంది జర్నలిస్టుల ప్లాట్లు రూపురేఖలు మారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు నిర్మించుకునేందుకు వీలుగా లేకుండా పోయాయని అక్కడ ఇళ్లు కట్టుకోవాలంటే కూడా కట్టుకోలేని పరిస్థితి ఉందని నేటికీ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో యధేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దీనిపై జర్నలిస్టులు పలుమార్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని దాదాపు 1.70 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకాలు అక్రమంగా జరిగినట్లు మైనింగ్ అధికారులు

### మౌలిక సదుపాయాలు కల్పించి,ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలి.
### జగన్నాథ గట్టు జర్నలిస్ట్ స్థలాలను పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం.

గుర్తించారన్నారు. మట్టి మాఫియా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 9 కోట్ల మేర నష్టం జరిగిందనీ, తక్షణ చర్యలు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు కూడా మైనింగ్ అధికారులు రిపోర్ట్ లో పేర్కొన్నారని తేలిపారు. కాని ఇప్పటివరకు మట్టి తవ్వకాలకు పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ,అధికార పార్టీ కి చెందిన పాణ్యం,కొడుమురు ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే ఈ అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.అందుకే అధికారులు ఆ మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారేమో అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పీ, స్పందించి జగన్నాథగట్టుపై మట్టి తవ్వకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రూ.9 కోట్లు అక్రమార్కుల నుండి రికవరీ చేయాన్నారు. జర్నలిస్టుల స్థలాల్లో అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చివేయించి, జిల్లా సర్వేయర్ ద్వారా రీ సర్వే చేయించి హద్దులను ఏర్పాటు చేయించేందుకు తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ నాయకులు రమేష్,విజయ్ కుమార్,చెన్నయ్య,విజయ్ కరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శిలో అక్రమాలన్నీ నిజమే

విజయవాడ మార్గదర్శి చిట్ ఫండ్స్ లో అక్రమాలు జరిగాయని సీఐడీ ఏడీజీ సంజయ్ తెలిపారు. చిట్ ఫండ్ చట్టం-1982 ను ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. చిట్ చందాదారుల డబ్బులను అక్రమంగా దారి మళ్లించారని ఢిల్లీలోని మీడియా సమావేశంలో వెల్లడించారు. చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ఊరుకోదని చెప్పుకొచ్చారు. సర్కారు చేతులు ముడుచుకొని కూర్చుంటే అనేక మంది ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అయినా ఎవరో వచ్చి పిర్యాదు చేస్తే తప్పు.. చట్ట ఉల్లంఘనలపై చర్యలు తీసుకోకుండా ఉండడం సరికాదన్నారు. అలా చేస్తే లక్షలాది మంది అమాయక ప్రజలు నష్టపోతారని వివరించారు. మార్గదర్శిలో మనీ లాండరింగ్ నిధుల మళ్లింపు జరిగిందని సంజయ్ చెప్పుకొచ్చారు. మార్గదర్శి చిట్స్ వ్యాపారంలో అనేక నిబంధనలను ఉల్లంఘించిందని, ఇప్పుడు అవే అక్రమాలు బయటపడుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం రాజమండ్రిలో మార్గదర్శి వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. మార్గదర్శి నిబంధనలను ఉల్లంఘించిందనే విషయాన్ని తాను ఏనాడో చెప్పానని నష్టాల్లో నడుస్తోందని కూడా చెప్పానని దానిపై ఆ సంస్థ ద్వారా తప్పులు బయ టకు తీసినందుకు తనపై రామోజీరావు కేసులు పెట్టించారని ఆరోపించారు. ప్రస్తుతం ఏపీ సీఐడీ విచారణలో అందుకు తగ్గట్లే చిట్ అక్రమాలు జరిగినట్లు ఇప్పుడు తేలుతోందన్నారు. మార్గదర్శిని రామోజీ తన ఇష్టమొచ్చినట్లు నడిపిస్తూ డిపాజిటర్ల సొమ్మును సొంత వ్యాపారాలకు వినియోగిస్తున్నారని ఉండవల్లి ఆరోపించారు. చిట్ ఫండ్ వ్యాపారం చేసేవారు వేరే వ్యాపారాలు చేయకూడదని ఉండవల్లి స్పష్టం చేశారు. బ్రహ్మయ్య అండ్ కంపెనీకి చెందిన సీఏను అరెస్ట్ చేస్తే. అది అందరు సీఏలపై దాడి ఎలా అవుతుందని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా తప్పేనన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఉండవల్లి స్పష్టం చేశారు. రామోజీ అయినా ఇంకెవరైనా చట్టం ముందు అంతా సమానమేనన్నారు. సాక్షాత్తూ వెంకటేశ్వరస్వామికే రూ.10 కోట్లు ఫైన్ వేశారని వెంకటేశ్వరస్వామి కంటే కూడా అతీతుడిననీ రామోజీ అనుకుంటారని కానీ, విజయ్ మాల్యా, రామోజీ రావు ఈ ఇద్దరూ చేసింది ఒక్కటే అని ఉండవల్లి వ్యాఖ్యానించారు. సెక్షన్ 477 - ఏ ప్రకారం అకౌంట్స్ తారుమారు చేస్తే శిక్ష తప్పదని స్పష్టం చేశారు. రామోజీరావుకు పారదర్శకత ఉంటే.. డిపాజిటర్ల పేర్లు విడుదల చేయాలని ఉండవల్లి డిమాండ్ చేశారు. అవినీతిని ప్రశ్నిస్తే.. రామోజీరావు పత్రికాస్వేచ్ఛపై దాడి అని చెప్పుకుంటారని ఉండవల్లి ఎద్దేవా చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయన్న ఆరోపణలపై ఏపీ సీఐడీ కేసులు నమోదు చేసింది. ఇండివిడ్యువల్ గ్రూపులకు సంబంధించిన ఫారం 21ను మార్గదర్శి చిట్స్ సమర్పించలేదని, బ్యాలెన్స్‌షీట్లను తెలియజేసే పత్రాలను కూడా మార్గదర్శి అందజేయలేదని అధికారులు తెలిపారు. మూడు నెలలుగా మార్గదర్శికి చెందిన 444 గ్రూపులకు సంబంధించి కార్యకలాపాలను నిలిపివేశారని తెలిపారు. డిసెంబర్ నుంచి ఈ ఫారం నింపి ఇవ్వలేదని సీఐడీ అధికారులు ఆరోపణలు చేస్తున్నారు.

# కర్నూలు జిల్లా నూతనకలెక్టర్,ను కలిసిన రాయలసీమ జరలిస్ట్ ఫోరమ్ కమిటీ

కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 12 విభారే న్యూస్ కర్నూలు జిల్లా కొత్త జిల్లా కలెక్టర్ సృజన,జాయింట్ కలెక్టర్ నారప రెడ్డి మౌర్య ను బుదవారం రాయలసీమ జర్నలిస్ట్ ఫోరమ్ కమిటీ సభ్యులు కలిసి బోకే ఇచి విషెస్ తెలియజేశారు.ఈ సందర్భంగా రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు బత్తిన నవీన్ మాట్లాడుతూ ఇద్దరూ ఐఏఎస్ మహిళా అధికారులు కర్నూలుకు ఒకరు కలెక్టర్గా ఒకరు జాయింట్ కలెక్టర్ గా రావడం సంతోషించదగ్గ విషయం ఉన్నారు . రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.చంద్రశేఖర్ రెడ్డి మరియు వైస్ ప్రెసిడెంట్ ఎస్ .నాగరాజు నూతన జాయింట్ కలెక్టర్కు పుష్పగుచ్ఛం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం జాయింట్ సెక్రటరీ ఏ.రాజేంద్రప్రసాద్ , మీడియా కన్వీనర్ డీ.షరీఫ్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జె అశోక్ కుమార్ , రేపల్లె రాజు, ఎం.నాగేంద్ర , లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు .



# దశరథరామయ్య వర్ధంతి... నిరాశ్రయులకు భోజనాలు పంపిణీ....



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 12 విభారే న్యూస్ రాయలసీమ మహిళా సంఘ్ నడపబడుతున్న నిరాశ్రయుల వసతి గృహంలో పి. దశరథ రామయ్య గారి వర్ధంతి సందర్భంగా నీరాశ్రయులకు ఈరోజు భోజన వసతి కల్పించారు.ఈరోజు వారికీ పండుగలాగ అన్ని రుచులతో కడుపునిండా భోజనం చేయడం చాలా సంతోషకరమన్నారు. వసతి గృహనిర్వాకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ.. ఈరోజు దశరథ రామయ్య గారి వర్ధంతి సందర్భంగా ఇక్కడ వసతి గృహంలో భోజనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరము అన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పది. పుట్టినరోజులు పెళ్లిరోజులు వర్ధంతులు ఇలాంటి గృహాలలో జరుపుకోవడం వల్ల అక్కడ ఉన్న వాళ్ళకు సహాయం చేసిన వాళ్ళు అవుతారు అన్నారు. అంతేకాకుండా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే ఇక్కడి నిరాశ్రయులకు వంటకు కావలసిన వస్తువులు కానీ వారు నిత్యము ఉపయోగించుకుని ( సబ్బులు, నూనె, పేస్టు,) ఇలాంటివి కానీ ఇవ్వవచ్చు అని తెలిపారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7386909207 చేయాలన్నారు

# అలా వెళ్తే అర్హ సర్ ప్రైజ్ చేయడం ఖాయం




బాలీవుడ్ లో హీరోలు ఇతర స్టార్స్ వారసులుగా తమ కూతుర్లను తీసుకుని రావడం చూశాం.. కానీ టాలీవుడ్ లో మాత్రం వారసులుగా అమ్మాయిలు రావడం చాలా తక్కువ. ఈ మధ్య కాలంలో నాగబాబు కూతురు నిహారిక. రాజశేఖర్ ఇద్దరు కుమార్తెలు శివాని మరియు శివాత్మికలు ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. వారు నటనతో పెద్దగా సక్సెస్ దక్కించుకోలేక పోతున్నారు. ఆ విషయం పక్కన పెడితే టాలీవుడ్ లో మరో వారసురాలు ఎంట్రీ ఇవ్వబోతుంది.ఇప్పటివరకు ఒక లెక్క ఇక నుండి ఒక లెక్క అన్నట్లుగా ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కూతురు అల్లు అర్హ 'శాకుంతలం' సినిమా తో ఎంట్రీకి సిద్ధం అయింది. ఆకట్టుకునే లుక్ అర్హ సొంతం.. అంతే కాకుండా చిన్న వయసులోనే మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. మొత్తానికి అర్హ సినిమాల్లోకి రాకముందే వార్తల్లో నిలిచింది.శాకుంతలం సినిమాలో చివరి పది నిమిషాల పాటు భరత రాకుమారుడి పాత్రలో కనిపించబోతుంది. అర్హ ఎంట్రీ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో అర్హ పాత్ర గురించి రకరకాలుగా ప్రేక్షకులు మాట్లాడుకుంటున్నారు. అయితే చిత్ర యూనిట్ సభ్యులు మాత్రం శాకుంతలం సినిమాలో అర్హ పాత్ర గురించి ఎక్కువ ఊహించుకోకుండా సినిమాకు వస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆ పాత్రకు సర్ ప్రైజ్ అవుతారని అంటున్నారు.అర్హ నటన గురించి డైలాగ్ డెలివరీ గురించి సమంత ఇప్పటికే రెండు మూడు ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. నటన అనేది అర్హ బ్లడ్ లో ఉందని... అంతే కాకుండా పెద్ద డైలాగ్ ను కూడా సునాయాసంగా చెప్పేసిందని సమంత చెప్పుకొచ్చింది. దాంతో ఫ్యాన్స్ అంచనాలు పెంచుకుని మరీ ఎదురు చూస్తున్నారు. మరీ అంచనాలు పెట్టుకుంటే పది నిమిషాల పాత్రతో సంతృప్తిపర్చడం కష్టమే కనుక యూనిట్ సభ్యులు అంచనాలు పెట్టుకోకుంటే కచ్చితంగా అర్హ మెప్పిస్తుందని అంటున్నారు.శాకుంతలం సినిమా సూపర్ హిట్ అయ్యి. అర్హ పాత్రకు మంచి గుర్తింపు దక్కితే తప్పకుండా ముందు ముందు నిర్మాతలు చాలా మంది ఆమె ముందు క్యూ కట్టే అవకాశాలు లేకపోలేదు. చిన్న పాత్రలు ఉన్నా కూడా అర్హ ను సంప్రదించడం ఖాయం. అంతే కాకుండా అల్లు అర్జున్ తన సినిమా ల్లో కూడా అర్హ ను నటింపజేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# నో డౌట్..నిర్మాతలు హీరోల భజన చేయాల్సిందే!

నిర్మాతలెప్పుడు హీరోలకు భజేన చేస్తారు అన్నది వాస్తవం. పరిశ్రమలో ఎప్పటి నుంచే ఉన్న విధానమే ఇది. స్టార్ హీరోల ఇమేజ్ ఆధారంగానే సినిమా బిజినెస్ జరుగుతుంది అని ఎప్పటి నుంచో ఉంది. అందుకే హీరోని నిర్మాతలంతా బంగారు బాతులా చూసుకుంటారు. కోట్ల రూపాయల పారితోషికంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తారు. పేరు కే నిర్మాత కానీ...మిగతా కథ అంతా హీరోలే వెనుకుండి నడిపిస్తారు.దర్శకులు కూడా వాళ్లకు వంతు పాడాల్సిందేనని చాలా కాలంగా వింటూనే ఉన్నాం. అయితే ఇటీవలి కాలంలో ఈ విధానం మారుతుంది అన్నది అంతే వాస్తవం. హీరో ఇమేజ్ అనేది కేవలం మొదటి రెండు..మూడు రోజులే. తర్వాత సినిమాలో విషయం ఉంటేనే జనాలు థియేటర్ కి వస్తారు? అన్నది ఎవరైనా నర్మగర్భంగా ఒప్పుకోవాల్సి వాస్తవం. ఒకప్పటిలా హీరో బొమ్మని చూపించి సినిమా ఆడించేద్దాం. పైసలు లాగేద్దాం అంటే కుదరదు.కటౌట్ తో పాటు కంటెంట్ కూడా అంతే కీలకం. ఇంకా చెప్పాలంటే కటౌట్ కంటే కంటెంట్ ఇక్కడ కీలక భూమిక పోషిస్తుందని కొన్ని సినిమా ఫలితాలు చెప్పకనే చెప్పాయి. అయినా సరే మాకు మాత్రం హీరోల భజనే కావాలంటున్నారు కొందరు నిర్మాతలు. అందులో రాజుగారు కూడా ఉన్నట్లు తాజాగా తెలుస్తుంది. నిర్మాతలు హీరోలను పొగుడుతూనే ఉండాలా? అన్న ప్రశ్నకు రాజుగారు ఏమని బధులిచ్చారంటే? 'స్టార్ అంటే స్టార్ హీరోనే. ఏ భాషకు వెళ్లినా వాళ్లే స్టార్స్. మార్నింగ్ షోలు వేస్తే థియేటర్లు ఫుల్ చేసేది వాళ్లే. అందులో ఎలాంటి కాంట్రవర్సీ లేదంటూ కుండబద్దలు కొట్టేసారు. అయితే ఇదే రాజుగారు కొన్ని రోజుల క్రితం హీరోల్ని నమ్మి కాదు..కథల్ని నమ్మి సినిమాలు చేయండని ఓ సమావేశం ఏర్పాటు చేసి మరీ చెప్పారు. పరిశ్రమ ఫలితాల విధానం మారిందని...కటౌట్ కంటే కంటెంట్ కే ప్రేక్షకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని హితబోధ చేసారు. మరి ఇప్పుడా క్లాస్ ఏమైనట్లో ఆ పెరుమాళ్లకే ఎరుక సామీ.



# చివరి బంతిని అందుకే అటువైపుగా విసిరా: డేవిడ్ వార్నర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ 2023) 16వ సీజన్‌లో బోణీ కొట్టే అవకాశాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ కొద్దిలో చేజార్చుకుంది.ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ఢిల్లీపై ముంబయి ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చివరి బంతికి రెండు పరుగులు అవసరమైన క్రమంలో కామెరూన్ గ్రీన్‌తో కలిసి టిమ్ డేవిడ్ రనౌట్ ప్రమాదం నుంచి తప్పించుకొని ముంబయిని విజయతీరాలకు చేర్చాడు. ఒకవేళ టిమ్ కనుక రనౌట్‌గా పెవిలియన్‌కు చేరి ఉంటే ఈ సీజన్‌లో తొలిసారి సూపర్ ఓవర్ చూసే అవకాశం వచ్చి ఉండేది. అయితే, డేవిడ్ వార్నర్ బంతిని విసిరినప్పటికీ టిమ్ సురక్షితంగా క్రీజ్‌లోకి చేరిపోయాడు. కామెరూన్ గ్రీన్ వైపు విసిరి ఉంటే రనౌట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవనే అభిప్రాయం ఢిల్లీ అభిమానుల్లో నెలకొంది. ఈ క్రమంలో స్ట్రైకర్ వైపు విసరడానికి గల కారణాలను వార్నర్ వెల్లడించాడు."గత మూడు మ్యాచులను గమనిస్తే.. ముంబయితో జరిగిన మ్యాచ్‌లో మావాళ్లు అదరగొట్టారు. అయితే, ఓడిపోవడం కాస్త బాధగా ఉంది. కానీ, జట్టు సభ్యులు మాత్రం నాణ్యమైన ప్రదర్శన చేశారు. అలాగే ముంబయి కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఆడాడు. నోకియా అంతర్జాతీయ స్థాయి బౌలర్. అతడు మేం ఆశించిన దానికంటే ఎక్కువగానే ప్రదర్శన ఇచ్చాడు. ముస్తాఫిజర్ కూడా ఉత్తమంగా బౌలింగ్ చేశాడు. ఇక చివర్లో టిమ్ డేవిడ్ రాంగ్‌సైడ్‌లో పరిగెత్తాడు. దీంతో స్టంప్స్ పడగొట్టేందుకు బంతిని కాస్త పైకి వేసేందుకు ప్రయత్నించా. ఇప్పటి వరకు జరిగిన మ్యాచుల్లో మాకు కొన్ని సానుకూలాంశాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో త్వరగా వికెట్లను కోల్పోవడం నష్టం చేకూర్చింది. అక్షర్ మాత్రం అదరగొట్టేశాడు. టాప్-4లో అతడు ఆడితే మరింత ప్రయోజనం ఉంటుందని అనిపిస్తోంది" అని వార్నర్ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో అక్షర్ (54)తోపాటు డేవిడ్ వార్నర్ (51) హాఫ్ సెంచరీలు సాధించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**